# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం | 9 | జూన్ | 2024 పేజీలు: 6


## రాజీ పడితే.. ఇరువురు గెలుస్తారు

**మెగా జాతీయ లోక్ అదాలత్‌లో 701కేసుల పరిష్కారం**

**జిల్లా జడ్జి వేణు**

2





# రారండోయ్... సర్కార్ బడికి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్ బడిబాట ర్యాలీలో ఇంటింటికి తిరిగి ప్రచారం**

మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజా జ్యోతి ): ప్రైవేటుకు ధీటుగా సకల సౌకర్యాలతో, ప్రావీణ్యం కలిగిన గురువులతో విద్య బోధన కలిగిన... కడుపునిండా పౌష్టిక ఆహారం ఉచితంగా అందజేసే సర్కారు బడులను ఆదరించి, బడుల్లో చేరాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )కోరారు. నియోజకవర్గంలోని మిర్యాలగూడ, దామరచర్ల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయశంకర్ సార్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం ర్యాలీ ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించి ప్రభుత్వ పాఠశాలల్లో పేరు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ ఆధునీకరణ, బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ ప్యానెల్ బోర్డు ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాబోధన చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఒకటి నుండి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్య బోధన, రెండు జతల స్కూల్ యూనిఫార్మ్, పౌష్టికాహారంతో ..మిగతా 2లో

### అమాయక ప్రజలను మోసం చేస్తున్న

# నిందితుల అరెస్టు

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్లగొండ జూన్ 8, (ప్రజా జ్యోతి): అమాయక ప్రజల ఆధార్ కార్డులు సేకరించి అడ్రెస్స్ లు మారుస్తూ బ్యాంక్ అధికారులను మోసం చేస్తూ లోన్లు పొందుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్ నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు -ఆధార్ కార్డులు (27), నగదు రూ. 1,32,600-00, సెల్ ఫోన్లు (44), రెండు కార్లు, పాన్ కార్డులు (83),సిమ్ కార్డులు (18),డెబిట్/క్రెడిట్ కార్డు: (92),రబ్బరు స్టాంపులు (64),) ,ల్యాప్‌టాప్‌లు: (3), కలర్ ప్రింటర్: (1) , బోగస్ సంస్థలు పత్రాలు: (9)

**నిందితుల వివరాలు**

కాశమల్ల నాగరాజు, ముత్తయ్య, వయస్సు: 38 సంవత్సరాలు, కులం:మాల, ఓ సి సి కార్ డ్రైవింగ్ రియల్ ఎస్టేట్, ప్రేరణ స్కూల్ దగ్గర, చైతన్యపురి, డీవీకే రోడ్, నల్గొండ టౌన్. 2. కాశమల్ల క్రాంతి కుమార్ తండ్రి పాండురంగయ్య, వయస్సు: 40 సంవత్సరాలు., కులం:ఓ సి సి ఆఫీస్ నెం.104, కే టి సి ఇల్యూమినేషన్, విఠల్ రావ్ నగర్, మాదాపూర్, ఫ్లాట్ నం.501, సాయి నక్షత్ర అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.5%జీ%, పంచవటి కాలనీ, మణికొండ, హైదరాబాద్ శిలువేరు సతీష్ తండ్రి గురువయ్య, వయస్సు: 34 సంవత్సరాలు., కులం: మంగలి, ఓ సి సి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వెబ్ డిజైనర్. లిమిటెడ్, మాదాపూర్, హైదరాబాద్, ఇ.నం.294, బీహెచ్‌ఈఎల్ ఎంప్లాయీస్ కాలనీ, ఉస్మాన్ నగర్, కొల్లూర్ పటాన్‌చెరు, హైదరాబాద్ గత కొంత కాలంగా కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామానికి చెందిన కాశమల్ల క్రాంతి కుమార్ తండ్రి పాండు రంగయ్య హైద్రాబాద్ యం.బి.ఏ చదివి తను సాఫ్ట్ వేర్ కంపనీ స్వయంగా పెట్టుకొని ..మిగతా 2లో

# పర్యాటక ఆధ్యాత్మిక రెస్టివేషన్ సెంటర్‌గా బుద్ధవనం

**బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో బుద్ధవనం అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి**

**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

హాలియా,జూన్8(ప్రజా జ్యోతి) : టూరిజం ప్రమోషన్ లో భాగంగా శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగార్జునసాగర్ లోని బుద్ధవనంను సందర్శించారు.సందర్భంగా మాట్లాడుతూ బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒక ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్ లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని కొనియాడారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధ వనమును పర్యాటక ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్ గా తీర్చి దిద్దుతామన్నారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్ లో తెలంగాణలోని బుద్ధ వనమును అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని చెప్పారు.యావత్ భారతదేశానికి ప్రపంచానికి బౌద్ధ వారసత్వం సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.నాగార్జునసాగర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వలన ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ..మిగతా 2లో





## అమాయక ప్రజలను మోసం చేస్తున్న నిందితుల అరెస్టు

మొదటి పేజీ తరువాయి...

నష్టాలు రాగా అదే కంపనీలో ఉద్యోగిగా పని చేస్తున్న శిలువేరు సతీష్ తండ్రి గురువయ్య లు తక్కువ సమయంలో ఏక్కువ అక్రమ సంపాదనా సంపాదించాలి అనే దురుద్దేశంతో తన బాబాయి అయిన నల్లగొండ పట్టణానికి చెందిన కాశామల్ల నాగరాజు తండ్రి ముత్తయ్య కి నీకు తెలిసిన చదువు రాని అమాయకుల నుండి ఆధార్ కార్డు తీసుకొస్తే కొంత డబ్బులు ఇస్తానని చెప్పగా సరేనని ఒప్పుకుని అతనికి తెలిసిన కొంత మంది ఆధార్ కార్డు తీసుకొని వచ్చి ఇస్తాడు. తరువాత వారి ఆధార్ కార్డ్ ల సహాయంతో పాన్ కార్డు తీసుకొని ఫోన్ నెంబర్లతో లింక్ చేయడానికి కొత్త సిమ్ తీసుకొని ఆధార్ కార్డ్ లను ఫోటోషాప్ లో అడ్రెస్ లను మాత్రమే మార్చి మార్ఫింగ్ చేసి, వివిద బ్యాంక్ లలో అకౌంట్ ఓపెన్ చేసి అట్టి బ్యాంక్ పాస్ పుస్తకాలను, చెక్ బుక్ లను, ఏటీఎం కార్డులను, వీరి వద్దనే పెట్టుకుని వాటి ద్వారా వీరే నగదు బదిలీ చేసి అట్టి వ్యక్తుల బోగస్ కంపనీలను తప్పుడు పత్రాలను స్రష్టించి వీరు ఇక్కడ ఉద్యోగస్తులని వీరి ఆదాయం అదికంగా చూపించడానికి కొన్ని లావాదేవీలు చేసి సిబిల్ స్కోర్ పెంచుకొని లోన్లు తీసుకుని మరియు క్రెడిట్ కార్డ్ లు తీసుకొని బ్యాంక్ కట్టకుండా అట్టి డబ్బులతో జల్సాలు వ్యక్తిగత అవ్సరాలకు వాడుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా యస్పీ మాట్లాడుతూ ఎవరికైనా ఏలాంటి తమ వ్యక్తిగత ఆధారాలు మోసపూరితమైన వ్యక్తులకి ఇచ్చి మోసపోవద్దని అన్నారు.

## పర్యాటక ఆధ్యాత్మిక రెస్టివేషన్ సెంటర్‌గా బుద్ధవనం

మొదటి పేజీ తరువాయి...

తప్పక సందర్శించాల్సిన ప్రాంతం బుద్ధవనమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కుందూరు జేవీర్ రెడ్డితో కలిసి బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఆ తరువాత బుద్ద వనంలో మహా స్తూపం మహా స్తూపం జాతకవనం ధ్యాన వనములను తిలకించారు. మహా స్తూపం లోపల కొంతసేపు ధ్యానం చేశారు. బుద్ధవనం విశేషాలను ప్రముఖ బౌద్ధ విశ్లేషకుడు డాక్టర్ తమని శివ నాగిరెడ్డి వారికి వివరించారు. బుద్ధ వనములో దేశీయ అంతర్జాతీయ పర్యాటకులకు కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులకు మెరుగైన సౌకర్యంలు కల్పించాలని సూచించారు. అనంతరం పర్యాటకశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పర్యాటక సంస్థ జిఎం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పొదిల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రారండోయ్... సర్కార్ బడికి

మొదటి పేజీ తరువాయి...

మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేయబడుతుందన్నారు. నియోజకవర్గంలోని29హైస్కూల్ లలో బడులను పరిశుభ్రంగా ఉంచేందుకు తన సొంత నిధులతో స్వీపర్లకు జీతాలు అందజేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా ప్రతి ఆవాస ప్రాంతంలో ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడుల్లో ఉన్న సౌకర్యాలు విద్యాబోధన పై వివరించి, వారికి భరోసా కల్పించడమే కాక ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. పాఠశాలల్లో ఇలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ, జడ్పిటిసి లలిత హాథిరామ్,ఎంపీడీవో మూర్తి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,చందు,అశోక్ కుమార్,మాజీ సర్పంచ్ బంటు కిరణ్, కాంగ్రెస్ నాయకులు కుర్ర నాగు నాయక్,గాజుల శ్రీనివాస్,కందుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాజీ పడితే... ఇరువురు గెలుస్తారు

## మెగా జాతీయ లోక్ అదాలత్ లో 701కేసుల పరిష్కారం

## జిల్లా జడ్జి వేణు

మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజా జ్యోతి ): పంతాలకు పోకుండా రాజీ పడితే ఇరువురు గెలుస్తారని, సమాజానికి నష్టం కలిగించని కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరిస్తున్నామని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి, న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ జి. వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన మెగా జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఇరువురు వారికి వారే వచ్చి రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునే అవకాశం లోక్ అదాలత్ చట్టం కల్పిస్తున్నదని ఆయన అన్నారు. సంవత్సరానికి 4 సార్లు కాకుండా ప్రతి రోజూ కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ లో తుది తీర్పు అవుతుందని, అవార్డు కాపీ ఇవ్వడం జరుగుతుందని, పై కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని ఆయన అన్నారు. మనిషి దురాశ వల్లనే అన్ని అనర్థాలని, సమస్యలు పరిష్కరించుకుంటే మేలని, వ్యక్తిగత, దేశాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. కోర్టుకు వచ్చే ముందు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికీ ఉచిత న్యాయ సహాయమందించేందుకు ఒక న్యాయ వాది ఉంటారని ఆయనను సంప్రదించాలని ఆయన కోరారు. ప్రజలు లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం అదనపు జిల్లా కోర్టులో అదనపు జిల్లా జడ్జి వేణు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి వారి వారి కోర్టుల్లో 105 సివిల్, 139 ఎస్టిసిలు, 25 క్రిమినల్, పిఎల్సి 25, ఈ పెట్టి 307, మొత్తం 701కేసులను ఉదయం నుండి సాయంత్రం వరకు పరిష్కరించారు. అదాలత్ లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.వేలాద్రి ఉపాధ్యక్షుడు ఎండీ.ఇబ్రహీం, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్న, ఒన్ టౌన్ , టూ టౌన్ సిఐలు జి.సుధాకర్, పీ.నాగార్జున, ఎస్ఐ శీనునాయక్ లు పాల్గొన్నారు. అదాలత్ లో పాల్గొన్న కక్షిదారులు, ఫిర్యాదిదారులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.



# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్**

**పోచంపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు**



భూదాన్ పోచంపల్లి, జూన్ 08 (ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే విజయం అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ అన్నారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పుడు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గెలిపించుకున్నాము. రాబోయే కాలంలో కూడా స్థానిక సంస్థలలో పోచంపల్లి మండలంలో గాని పట్టణంలో గాని అన్ని ఎంపీటీసీలు జడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్లని సింగిల్ విండో చైర్మన్ లని నీటి సంఘాలని ఇతర అన్ని స్థానిక సంస్థల సంబంధించినటువంటి ఎలాంటి వైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని సృష్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ మెరుగు శశికళ వంగురి పాండు కుక్క కుమార్ గునిగంటి వెంకటేష్ సంజీవ అజాస్ బిట్ల గణేష్ సీత సుధాకర్ రుద్ర చంద్ర ప్రకాష్ కుక్క బాలనర్సింహ యాదగిరి యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మృగశిర కార్తె ప్రభావంతో పోచంపల్లిలో చేపలకు డిమాండ్

భూదాన్ పోచంపల్లి, జూన్ 08 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో మృగశిర కార్తె ప్రభావంతో చేపలకు భలే డిమాండ్ ఏర్పడింది. మృగశిర కార్తె నాడు చేపలు తింటే మంచిది అనే నానుడి అనాదిగా వస్తుంది. దాని ఫలితంగా శనివారం ఉదయం నుండే చేపలు కొనడానికి ప్రజలు ఉత్సాహం చూపారు. దీనితో చేపల మార్కెట్లు రద్దీగా మారాయి. చేపలలో రౌవుట, బొచ్చా కిలోకు 220 చొప్పున విక్రయాలు జరిగాయి.

# రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటు

**కొండ మల్లేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరుకొండ రాము**



కొండ మల్లేపల్లి జూన్ 08 ప్రజా జ్యోతి : అక్షర యోధుడు,ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత,తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు ఈనాడు సంస్థలలో దేశవ్యాప్తంగా పత్రికా మీడియా రంగాలలో కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా మీడియా రంగంలో తెలుగు ఖ్యాతిని పెంచారన్నారు మీడియా రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా విలువలతో కూడిన సేవలు అందించారన్నారు అన్నదాత, ప్రియా పచ్చడి, మార్గదర్శి తోడుంటే ఆనందం మీ వెంటే అంటూ ఎన్నో విలువలతో కూడిన వ్యాపారాలు చేసేవారన్నారు రామోజీ ఫిలిం సిటీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందనన్నారు పేపర్ బాయ్ గా, జర్నలిస్టుగా, మీడియా అధిపతులుగా,గొప్ప పారిశ్రామిక వ్యాపారవేత్తగా తమ విలువైన సేవలు తెలుగుజాతికి అందించారన్నారు జర్నలిజంలో ఒక శిఖరం నేలకొరిగిందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు పత్రిక మీడియా సోదరులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**

**అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 08(ప్రజాజ్యోతి):గ్రూప్ 1 ప్రీమిలినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదనవు కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక అన్నారు.శనివారం స్థానిక సాయి గౌతమి జూనియర్ కాలేజి లో చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరగాలని,అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా ముందు పరీక్షా పత్రాలు ఓపెన్ చేయాలని అలాగే ఉదయం 8.00 గంటల నుండి అభ్యర్థులు లోపలికి పంపడం జరుగుతుందని అన్నారు.ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఉదయం 9.00 నుండి బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని సూచించారు.అభ్యర్థులు కేంద్రాలకు త్వరగా చేరుకోవాలని సూచించారు.అన్ని కేంద్రాల్లో ఉదయం 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో లోపలికి అనుమతి ఇవ్వొద్దని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ముఖ్యంగా అన్ని కేంద్రాల్లో నిరంతర విద్యుత్ తో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.అన్ని కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని సూచించారు.అలాగే అభ్యర్థులు హాల్ టికెట్ లో గల అంశాలను తప్పక పాటించాలని జిల్లాలో ఏర్పాటు చేసిన 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షలకు రాయనున్నారని,9న ఉదయం హుజూర్ నగర్,కోదాడ,అలాగే తిరుమలగిరి,తుంగతుర్తి నుండి అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి బస్సుల సదుపాయం కల్పించామని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్,రీజనల్ కో ఆర్డినేటర్ డా.వెంకటేశం,ప్రిన్సిపల్ వై.లక్ష్మయ్య గౌడ్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

కోదాడ టౌన్ జూన్ 8 ( ప్రజా జ్యోతి): సుధీర్ఘ కాలంగా కోర్టులలో పెండింగ్ లో వున్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజ మార్గమని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాం సుందర్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజీ పడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల గ్రామాలలో శాంతిభద్రతలు మెరుగుపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులలో వున్న 3,847 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారం చేసారు. 16,87, 920 జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీ హెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు తాటి మురళీ, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వర రావు, ఈదుల కృష్ణయ్య, రంజాన్ పాషా, దావీదు,ఉయ్యాల నర్సయ్య, మందా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ గోవర్ధన్ , నాగుల్ పాషా , కంచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటు

**యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ**

నార్కట్ పల్లి జూన్ 08 ప్రజా జ్యోతి: అక్షర యోధుడు,ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత,తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు ఈనాడు సంస్థలలో దేశవ్యాప్తంగా పత్రికా మీడియా రంగాలలో కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా మీడియా రంగంలో తెలుగు ఖ్యాతిని పెంచారన్నారు మీడియా రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా విలువలతో కూడిన సేవలు అందించారన్నారు అన్నదాత, ప్రియా పచ్చడి, మార్గదర్శి తోడుంటే ఆనందం మీ వెంటే అంటూ ఎన్నో విలువలతో కూడిన వ్యాపారాలు చేసేవారన్నారు రామోజీ ఫిలిం సిటీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందనన్నారు పేపర్ బాయ్‌గా, జర్నలిస్టుగా, మీడియా అధిపతులుగా, గొప్ప పారి శ్రామిక వ్యాపార వేత్తగా తమ విలువైన సేవలు తెలుగుజాతికి అందించారన్నారు జర్నలిజంలో ఒక శిఖరం నేలకొరిగిందని ఆయన ఆత్మకు శాంతిచే కూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు పత్రిక మీడియా సోదరులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా న్యాయమూర్తి సమక్షంలో పలు కేసుల పరిష్కారం







భువనగిరి,జూన్ 8 (ప్రజాజ్యోతి): తేది:8.06.2024 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించారు.ఈ జాతీయ లోక్ అదాలత్ ను భువనగిరి కోర్టు ప్రాంగ నంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారం భించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న,న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందచే యటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావ రణములో ఉండటమేకాకుండా సివిల్ కేసులను కూడా పరిష్క రించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు,ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని, రాజీయే రాజ మార్గమని,ఈరోజు లోక్ అదాలత్ లో వరకట్నం క్రిమినల్,కేసులోని ఇరువురు భార్యా భర్తలు వారి వివాదాన్ని విడనాడి తిరిగి వారి వైవాహిక జీవనములో కలువటం విశేషం అని తెలిపి జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయడమైందని కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ,న్యాయమూర్తులు, న్యాయవాదులు,పోలీసు యంత్రాంగంఎంతో కృషి చేశారని,పోలీసువారు వివిధ రకాల విధులలో నిమగ్నమై ఉంటూ సమయం కేటాయిం చలేని పరిస్తితులలో కూడా జిల్లాలోని,పెండింగు కేసులను పరిష్కరించవలెనని చేసిన సూచనలకు అనుగునం గా కృషి చేశారని తెలిపారు. కార్యక్రమం లో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ మరియు కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ డి.నాగేశ్వర్ రావు,అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత,ఎ.సి.పి రవీందర్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్ ఎ.పి.పి.ఒ సౌజన్య,న్యాయ సహాయ న్యాయ వాదులు,ఎస్ జయపాల్,జి.శంకర్ కక్షి దారులు,పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 8421 క్రిమినల్ కేసులు,6 సివిల్ కేసులు,ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు,15, ఎస్. బి.ఐ,13 కేసులను,ట్రాఫిక్ చలాన కేసులు,13974 మొత్తం 22429 పరిష్కరించబడ్డాయని తెలిపారు.



# ప్రజా జ్యోతి వార్తకు స్పందన

నడిగూడెం, జూన్ 8( ప్రజా జ్యోతి ): నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చెత్త సేకరించడానికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనే ఉద్దేశంతో శుక్రవారం నాడు కరివిరాల గ్రామంలో పారిశుద్ధం పడకేసిందా! అనే వార్త ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురించిన కథనానికి అధికారులు తక్షణమే స్పందించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ని వీధుల వెంట చెత్తని సేకరించడానికి వెంటనే పంపించారు. ఈ సమస్యలను క్లియర్ చేసిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలపడంతో పాటు సామాజిక కథనాలను వెతికి తీసిన ప్రజా జ్యోతి దినపత్రిక కు ప్రజలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

08 Jun 2024 - Page 5

## కరివిరాల గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసిందా..

ఎంత చెప్పినా పట్టించుకోని నాథుడే కరువాయే....

పేరుకే ప్రత్యేక అధికారులు...

నడిగూడెం, జూన్ 7 ( ప్రజా జ్యోతి ): నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామం లో పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తుతున్నాయి. చెత్త సేకరించడానికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇది ఇలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే సర్పంచుల పదవి కాలం ముగియడంతో ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి ప్రత్యేక అధికారుల ను ప్రతి రెండు గ్రామాల కు ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ప్రత్యేక అధికారుల పర్య వేక్షణ లోపం వల్లనే గ్రామంలో పారిశుధ్యం పడకే సిందని పంచాయతీ సిబ్బంది వీధుల వెంట చెత్త సేక రించడానికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు రావట్లేదని, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ని విధులకు నిర్వహించకుండానే సంబంధిత అధికారులు బిల్లులను పెట్టుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను పంపించమని గ్రామ సెక్రెటరీ ఎన్ని సార్లు ఫిర్యాదు చేసి న స్పందించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరి స్తున్నారు. దీంతో వీధుల వెంట చెత్తని సేకరించడానికి ట్రాక్టర్ రావట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి దు ర్వాసనతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# మనస్థాపం చెంది వ్యక్తి మృతి

హుజూర్ నగర్ జూన్ 08( ప్రజా జ్యోతి): భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని మనస్తాపం చెంది వ్యక్తి మృతి చెందిన ఘటన హుజూర్ నగర్ లో చోటుచేసుకుంది వివరాల్లోకెళితే హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ రంజిత్ భార్య స్వప్న వీరిరువురు 14 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకొన్నారు.గత కొంత కాలంగా తన భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని తనని ఇబ్బంది పెడుతుందన్న కారణంతో బాధితుడు మనస్థాపం చెంది వీడియో మాట్లాడి ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.తన భార్య ఒకరితో అక్రమ సంబంధం పెట్టుకుందనీ ఎన్నిసార్లు చెప్పినా మారటం లేదని బాధ భరించలేక ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడు. సెల్ఫీ వీడియోలో పిల్లలు జాగ్రత్త అని చెల్లెలకు చెప్పాడు. నా భార్యను,దుర్గాను వదిలిపెట్టొద్దని కఠినంగా శిక్షించాలని. తన చావుకి కారకులైన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సెల్ఫీ వీడియో ద్వారా రికార్డ్ చేసి ఆత్మహత్య చేసుకున్నడు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**ఉమ్మడి నల్గొండ బాల బాట జిల్లా కో -ఆర్డినేటర్ మామిడి పరంధాములు**

పెన్ పహాడ్ మండల ప్రతినిధి జూన్ 8(ప్రజా జ్యోతి): మండల కేంద్రం లోని అన్ని గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలాలకు దీటుగా ఉత్తమ ఉపాధ్యాయుల చే నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాదిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి- ప్రభుత్వ బడుల్లో గుణాత్మక విద్యను పొందాలని అలాగే బడిఈడు పిల్లల్ని బడిలో అత్యధిక సంఖ్యలో చేర్పించాల్సిన బాధ్యత గ్రామంలో ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలపై ఉందని అదేవిధంగా గ్రామంలోని విద్యార్థుల కు మంచి విద్యను పొందేలాగా కృషి చేయాలని గ్రామ ప్రజల, పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధి కి దోహదపడాలని,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేసామాజిక బాధ్యత మన అందరి పై ఉందని ఉమ్మడి నల్గొండ బాల బాట జిల్లా కో-ఆర్డినేటర్ మామిడి పరంధాములు అన్నారు .



# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న అలియాస్ (చింతపండు నవీన్) గెలుపు

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన నాయకులు**

**సూర్యాపేట జిల్లా మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు ఎలిమినేటి రమేష్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 08 (ప్రజాజ్యోతి): ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ తీన్మార్ మల్లన్నకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు సూర్యాపేట జిల్లా నాయకులు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కష్టపడి పట్టభద్రుల నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించిన గెలుపుకు అహర్నిశలు కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు ఎలిమినేటి రమేష్,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు దేగల రమేష్,బాలెంల సర్పంచ్ రామసాని రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాదంశెట్టి వీరన్న,సూర్యాపేట మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్,జిల్లా యూత్ అధ్యక్షులు నల్లగుంట్ల సందీప్,చివ్వెంల మండల అధ్యక్షలు గన్న జానకి రాములు,మునగాల మండల అధ్యక్షులు నాగుశంకర్,సకినాల కృష్ణ,సుతారి సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తి నగేష్,తోట మురళి,లాగినేని సురేష్,మాదంశెట్టి నాగేశ్వరరావు, సత్య నారాయణ, రాధాకృష్ణ,మామిడిశెట్టి అంజయ్య,రామసాని శ్రీనివాస్ నాయుడు,వారాల శ్రీనివాస్,దర్శనపు అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కంఠమహేశ్వర సురమాంబ దేవతల ద్వితీయ వార్షికోత్సవం

### మాలాధారన జల బిందెలతో భారీ ఊరేగింపు





పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 8 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని తంగేళ్ళగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర సూరమాంబ, వన ఎల్లమ్మ వన మైసమ్మ దేవతల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ కులస్తులు మాలాధారణ స్వీకరించారు. శనివారం దేవతామూర్తులకు జల బిందెలతో జలాభిషేకం, పసుపు, కుంకుమలు, పూలమాలలు దేవత మూర్తులకు సమర్పించి మహిళా సోదరీమణులు స్వామివారి హారతులు ఆశీర్వాదం అందుకున్నారు. నూతన దేవాలయంలో మాలాధారణ స్వాములు దేవత మూర్తులకు అభిషేకం గణపతి పూజ రోహనం దేవత మండపాదనలు గణపతి హెూమం రుద్ర హెూమం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సంధ్యా వేళలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవతలకు కళ్యాణ మహెూత్సవం, మాలాధారణ స్వాములు సమస్త గ్రామ ప్రజలు అంగరంగ వైభోగంగా కళ్యాణ మహెూత్సవము జరిపించారు. ఆదివారం ఉదయం, వన మైసమ్మ, వన ఎల్లమ్మ, దేవతలకు బలిహరణ జరుగుతుందని నేటితో జాతర ముగుస్తుంది మాలాధారణ స్వాములు తెలియ జేశారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ దేశ గాని శ్రీనివాస్ గౌడ్, కేశగాని నరసయ్య గౌడ్, అబ్బ గాని బిక్షం గౌడ్, కాకునూరి బిక్షం గౌడ్, అబ్బ గాని కోటయ్య గౌడ్, కానుగు శేఖర్ గౌడ్, మామిడి కోటేశ్వరరావు గౌడ్, మామిడి శ్రీనివాస్ గౌడ్, కందుల సైదులు గౌడ్, మామిడి కోటేశ్వరరావు గౌడ్, రామయ్య, సైదులు, కోటయ్య, శ్రీనివాస్, వెంక న్న, అంజయ్య, పుల్లయ్య గౌడ కులస్తుల బంధువులు మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రామోజీరావు మృతి పట్ల టియుడబ్ల్యూజే (ఐజేయు)- సంతాపం

కోదాడ టౌన్ జూన్ 8 ( ప్రజా జ్యోతి): పత్రిక సంపాదకులు, ప్రచురణకర్త, వ్యాపారవేత్త రామోజీరావు మృతి పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) సూర్యాపేట జిల్లా యూనిట్, కోదాడ ప్రాంత జర్నలిస్టులు పక్షాన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. టి యు డబ్ల్యూ ( ఐ జేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోలా నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, టిడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి, దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాధే రాము, విక్రం రావు, సీనియర్ జర్నలిస్ట్ జయవరపు. నరేందర్ , మేదరమెట్ల శ్రీనివాస్, ఒక్క వంతుల శ్రీనివాస్, సతీష్, అలుగూరి హరినాథ్, ఆవుల మల్లికార్జున్, లంకేల దశరద రెడ్డి, మేకపోతుల వెంకటేశ్వర్లు, జూలూరు వీరభద్రం, కోట రాంబాబు, పగడాల వాసు చలిగంటి దామోదర్, దాచేపల్లి సతీష్, లావుడియా రమేష్, చారు గుండ్ల అజయ్, షేక్ శంషుద్దీన్, చలిగంటి మురళి, పల్లపు శ్రీనివాస్, గంధం రాము, చలిగంటి నాగరాజు, గాంధీ, వెంకన్న, వాసు, నరేష్, తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# గ్రూప్-1 పరీక్షకు పటిష్ట పోలీసు బందోబస్తు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి
### జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో పరీక్ష రాయనున్న 16899 మంది అభ్యర్థులు
### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నల్గొండ జూన్ 8 ( ప్రజా జ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) నిర్వహిస్తున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 47 సెంటర్లలో మొత్తం 16899 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సూచించారు.

### అభ్యర్థులకు సూచనలు:

పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి



అనుమతి ఇస్తారని, 10 గంటలకు పరీక్షా కేంద్రం గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు.

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసిఉంటుంది.

అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు.

ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.



# అక్షరాల సాగులో అలుపెరగని బాటసారి రామోజీ

### నింగికెగిసిన అక్షర కిరణం రామోజీ
### కృషితో నాస్తి దుర్భిక్షం నానుడికి నిలువెత్తు ఆదర్శం రామోజీ
### ఈనాడు దినపత్రికతో పాఠకుల మదిలో ఆనాడు .. ఈనాడు ... ఏనాడైనా
### అఖిలపక్షం ఆధ్వర్యంలో అక్షర యోధుడికి ఘన నివాళులు

కోదాడ టౌన్ జూన్ 8 (ప్రజా జ్యోతి) :కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడికి నిలువెత్తు ఆదర్శం రామోజీరావు అని కోదాడ అఖిలపక్ష నాయకులు ముక్తకంఠంతో పేర్కొన్నారు శనివారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఈనాడు కుటుంబం ఆధ్వర్యంలో అనారోగ్యంతో నింగికి ఎగిసిన అక్షర కిరణం రామోజీరావు సంతాప సభలో వారు మాట్లాడారు. ఓ సామాన్య కుటుంబం నుంచి అక్షరమే ఆయుధంగా తీసుకొని ఖండాంతరాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలకు కీర్తిని చాటిన అక్షర యోధుడు రామోజీరావు అన్నారు. ఈనాడు దినపత్రికతో పాఠకుల మదిలో నాడు ... ఈనాడు ... ఏనాడైనా రామోజీరావు చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కృషిని స్మరించారు. జర్నలిజానికే పరిమితం కాకుండా సినీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసి సంస్థలను నెలకొల్పి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన కల్పతరువు రామోజీ అన్నారు. ఆయన మృతి యావత్ భారతదేశానికే తీరని లోటు అన్నారు తనదైన శైలిలో సినీ పత్రిక వ్యాపారం వాణిజరంగాల్లో ప్రత్యేక మార్కును సంపాదించుకున్న అపర మేధావి రామోజీ రావు అని కొనియాడారు. రామోజీరావు మృతితో పత్రికా రంగం మూగ బోయిందన్నారు. ఈ సందర్భంగా రామోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సి హెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్తినేని శైదేశ్వరరావు, కనగాల వెంకటరామయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు, మేకల శ్రీనివాసరావు వంగవీ




# ఉపాధ్యాయుల ప్రమోషన్లకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపడం హర్షనీయం

## పిఆర్‌టి యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్

నల్లగొండ జూన్ 8, (ప్రజా జ్యోతి): ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నటువంటి ప్రమోషన్లు బదిలీలకు సంబంధించినటువంటి ప్రక్రియను ఈ ప్రభుత్వము కొనసాగించడం నిన్ననే షెడ్యూల్ రిలీజ్ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి పిఆర్టియు తెలంగాణ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అన్నారు. శనివారం నల్లగొండ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి అనేక రకాల ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన ఉందని హామీలు నెరవేరుస్తుందన్నారు. ముందుగా ముఖ్యంగా సిపిఎస్ రద్దు 317 బాధ్యులకు న్యాయం చేయడం అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి డిఏలు పలు రకాల పెండింగ్ బిల్స్ టూ త్రీ ఇయర్స్ నుంచి రాక కూడా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు మరి ప్రభుత్వం ఏర్పడి కూడా ఒక ఆరు నెలలు కంప్లీట్ కావస్తుంది కాబట్టి ముఖ్యమైన సమస్య బదిలీలు ప్రమోషన్లకు సంబంధించి షెడ్యూల్ ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం మిగతా సమస్యలు కూడా ప్రభుత్వము త్వరలోనే పరిష్కరించాలని కోరుకుంటున్నాం మరి ఈ కౌన్సిలింగ్ జరుగుతున్నటువంటి ఈ 20 రోజులు ఎల్లవేళలా జిల్లా ఉపాధ్యాయులకు జిల్లా శాఖ పక్షాన అందుబాటులో ఉండి జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని వాళ్లకు ఎటువంటి చిన్న లోటు జరగకుండా అన్యాయం జరగకుండా టిఆర్టి తెలంగాణ పక్షాన ఉపాధ్యాయులకు అండగా ఉంటామని తెలియజేస్తూ టిఆర్టియు తెలంగాణ నల్లగొండ జిల్లా సమావేశానికి విచ్చేసినటువంటి మీడియా మిత్రులు అందరికి కూడా టిఆర్టి తెలంగాణ నల్గొండ జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మరి ప్రభుత్వం విడుదల చేసినటువంటి బదిలీ ప్రమోషన్లకు సంబంధించినటువంటి షెడ్యూల్లో మరి ఏ అంశాల్ని పరిగణలోకి తీసుకోవాలని విషయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షంగాడు కులం కుశంగా మీకు వివరించడం జరిగింది. మరి ఈ అంశాలన్నిటిని కూడా ప్రభుత్వం పర్యలోకి తీసుకొని మరి ఇన్స్ట్రక్షన్స్ అందజేయవలసిందిగా కోరుకుంటూ మరి ఈ సందర్భంగా ఈ బదిలీ ప్రమోషన్ల షెడ్యూల్ కాలంలో నల్లగొండ జిల్లా శాఖ పక్షాన మేము అందరం కూడా ఇక్కడ కోశాధికారి సునీల్ మరియు మండల అధ్యక్ష కార్యదర్శులు అందరు కూడా మరి ఆఫీసులో అందుబాటులో ఉంటూ ఏ లిస్టులో గాని ఏ సమస్య వచ్చినా ఉపాధ్యాయులు అందరికీ కూడా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి మేము ఎల్లవేళలా కృషి చేస్తానో తెలియజేసుకుంటూ ఇదే సందర్భంలో మేము పలుమార్లు రాష్ట్ర శాఖ విన్నవించిన సందర్భంగా అంటే బదిలీలు చేపట్టాలని విన్నవించిన సందర్భంగా స్పందించి షెడ్యూల్ విడుదల చేసినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

థాంక్యూ సునీల్ కుమార్ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మా సంఘ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాడు దానికి ఎలక్షన్ కోడ్ పూర్తి కాగానే ఎలక్షన్ మాకు ప్రమోషన్స్ షెడ్యూల్ ఇవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది.

ఉపాధ్యాయులకు అంత ఆశిస్తుంది మీకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు సార్ చాలా ఆనందంగా ఉన్నంతవరకు మేనిఫెస్టోలో ఒకటో తరగతి జీతాలు పడుతున్నాయి చాలా ఆనందంగా ఉంది ఇదేవిధంగా ముందుకు తీసుకు పోయినట్లయితే మేము ఎల్లవేళలా మీ వెంట ఉంటామని తెలియపరుస్తూ నేడు గెలిచిన రేవంత్ మన తీన్మార్ మల్లన్న కి మా సంఘ పక్షాన నా పక్షాన ప్రత్యేకత ఆనాడు ప్రశ్నించే గొంతుక నేడు ఎలా ఒక ఎమ్మెల్సీగా ఎదిగిందంటే ఆపసించే గొంతుకు ఆదర్శంగా తీసుకొని ప్రతి సన్నివేశాలు మా ఉపాధ్యాయుల సమస్యలను మేము కూడా ప్రశ్నిస్తామని తెలియపరుస్తూ నేడు రేపటి నుంచి నేర్పించి జరిగేటువంటి ఉపాధ్యాయ కౌన్సిలింగ్ ప్రమోషన్లలో ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు స్వాగతం తెలియపరుస్తూ ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినటువంటి మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డికి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులకు పేరుపైన ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు అందుబాటులో తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయి ఇందులో ఎలాంటి సమస్యలు ఉన్న మేము ముందు ఉంటామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంకెన రాం చంద్రారెడ్డి , బత్తిని భాస్కర్ గౌడ్, ఆర్థిక శాఖ కార్యదర్శి అద్దంకి సునీల్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చెనగోని యాదయ్య గౌడ్, రేచర్ల శరత్, కేశబోయిన గోపాల్, పొదిలి యాదగిరి, డి.లక్ష్మీ నారాయణ, సముద్రాల నారాయణ, మిర్యాల మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో పుస్తకాల అమ్మకాన్ని నిషేధించాలి

## బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్




మునగాల జూన్ 8 (ప్రజా జ్యోతి): కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో పుస్తకాలు మరియు యూనిఫార్మ్ తదితర విక్రయాలను పూర్తిగా నియంత్రించాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మునగాల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యాసంస్థలలో పుస్తకాల విక్రయాల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సరీ ఎల్కేజీ విద్యార్థులకు కూడా పుస్తకాల రేటు వేలల్లో ఉంటుందని ఫీజుల విషయానికొస్తే వేల నుండి లక్షల్లో దోచుకుంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 2010 లో విడుదల చేసిన జీవోను పకడ్బందీగా అమలు చేసి పుస్తకాలను యూనిఫాం ను, విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడైనా కొనుక్కునే స్వేచ్ఛని ఇవ్వాలని అన్నారు. విద్యను వ్యాపారం చేస్తూ అధిక పీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 90 శాతం మంది ప్రజలు ఫీజులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఉన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఒత్తిళ్లకు లొంగకుండా పేద ప్రజల ప్రయోజనాల కోసం విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థి సంఘాల నాయకులతో ఫీజుల నియంత్రణ కమిటీ వేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించి పేద ప్రజల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన అన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్య హక్కు చట్టంను పకడ్బందీగా అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగస్తుల పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదివిస్తేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు .ఫీజులను నియంత్రించకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.